

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్



శనివారం

21 నవంబర్ 2026



వస్తే మూడు... పోతే నాలుగు

• ఉచిత బస్సు స్కీం ను పేయిల్ చేస్తున్నా అధికారులు • అవస్థలు పడుతున్న గర్భిణీ స్త్రీలు,
• బాలింతలు బస్టాండ్ ల వద్ద గంటల కొద్ది నిరీక్షణ • సమయపాలన పాటించని డిపో మేనేజర్లు, డ్రైవర్ గాండ్లు

శివ్వంపేట, నవంబర్ 20 (జనంసాక్షి): వస్తే మూడు పోతే నాలుగు అన్న చందాన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ వ్యవహారం తయారయిందంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబర్లో అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ ఆర్టీసీ ఉన్నతాధికారుల, అలసత్వం, విరసి, డిపో మేనేజర్ల మోద్దునిద్ర దీనికి తోడు డ్రైవర్ గాండ్లకు ఆడింది ఆటగా పాడింది పాటగా మారిపోయింది. బస్సులు నడిపే డ్రైవర్ మొదలుకొని కండక్టర్లు, డిపో మేనేజర్లు, చెకింగ్ అధికారులు, ఆర్టీసీ ఆర్ఎం వరకు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఆర్టీసీలో సమయపాలన పాటించకుండా, ఇష్టరీతిలో బస్సులు నడపడం వల్ల సమయం సందర్భం లేకుండా ఒకేసారి మూడు మూడు, నాలుగు నాలుగు బస్సులు వస్తూపోతూ ఉన్నాయి.

శుక్రవారం జనంసాక్షి జరిపిన పరిశీలనలో విస్తూపోయే నిజాలు బయటకు వచ్చాయి. ఉదయం 11:40 నిమిషాల నుంచి మధ్యాహ్నం 02:00 నిమిషాల వరకు గజ్వేల్ వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్లే ఒక్క బస్సు రాలేదంటే క్షేత్రస్థాయిలో ఆర్టీసీ పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే సంగారెడ్డి వైపు నుంచి గజ్వేల్ వెళ్లే బస్సులు 11:30 గంటల నుంచి 12:40 నిమిషాల వరకు ఒక బస్సు కూడా రాలేదు. అంతకుముందు ఇదే రూట్లో మూడు బస్సులు ఒకేసారి వెళ్లాయి. తూప్రాన్ వైపు 12:40 నిమిషాలకు జిపిపి డిపోకు చెందిన బస్సు రాగానే, అదే డిపో కు చెందిన బస్సు 12:44 మరొకటి వచ్చింది. మధ్యాహ్నం ఒంటిగంటకు జిపిపి డిపో బస్సు మరొకటి వచ్చింది. మధ్యాహ్నం 01: 20 నిమిషాలకు నర్సాపూర్ డిపోకు చెందిన బస్సుకూడా గజ్వేల్ వైపే వెళ్ళింది. కానీ గజ్వేల్ నుంచి సంగారెడ్డి వైపు వెళ్లే బస్సు ఒక్కటి కూడా రాలేదు. దీంతో ప్రయాణికులు గంటల కొద్ది రోడ్డుపై నిలబడి తీవ్ర ఇక్కట్లు పడ్డారు. అయితే ఇదే సమయంలో గంటల గంటల నిరీక్షణ తప్ప ఏంలాభం లేదు అనుకున్న మహిళా ప్రయాణికులు ప్రవేట్ ఆటోలను ఆశ్రయించి వారి గమ్యస్థానాలకు వెళ్లిపోయారు. మరికొందరు మహిళలు అయితే గంటల తరబడి రోడ్డుపై నిలబడి అలాగే ఉండిపోయారు. బస్సులను నిర్ణిత సమయానికి గమ్యస్థానాలకు సరిగా నడపకపోవడం వల్ల, ఆర్టీసీకి దారిద్రం దాపరించిందని పలువురు మహిళా ప్రయాణికులు ఆరోపించారు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఆడింది ఆటగా పాడింది పాటగా ఆర్టీసీ ప్రయాణం సాగుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేఖ విధానాల వల్ల, రవాణా శాఖ మంత్రి ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఉచిత బస్సు ప్రయాణాన్ని క్షేత్రస్థాయిలో పేయిల్ చేసే విధంగా అధికారుల వ్యవహార శైలి మారిపోయిందని మహిళా ప్రయాణికులు ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి సదుద్దేశంతో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభించారని, కానీ అది క్షేత్రస్థాయిలో సక్రమంగా బస్సులు నడుపుకోవడం వల్ల ఫెయిల్ అవుతుందని ప్రయాణికులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడానికి ఆర్టీసీ అధికారులు ఆడుతున్న ఆటలో ప్రభుత్వం పావుగా మారుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు అనుసరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేఖ విధానాల వల్ల బస్సు ప్రయాణం ముందుకు సాగడం లేదని క్షేత్రస్థాయిలో తేటతెల్లమైంది. ప్రభుత్వం ఒకటి నిర్ణయిస్తే, అధికారులు మరొకటి అమలు చేయడం ఆర్టీసీలో సమయపాలన పాటించకపోవడం వెరసి ప్రయాణికులలో నానాటికి ప్రభుత్వంపై వ్యతిరేఖత ఏర్పడుతున్నది. కొందరు మహిళలు అయితే ఈ ఉచిత ప్రయాణం వద్దని తమ వద్ద డబ్బులు తీసుకోవాలని దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రభుత్వం చెప్పేది ఒకటి క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నది మరొకటి అని రెంటికి పొంతనలేదని, ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం 01: 59 గంటలకు జీ పీపీ డిపో బస్సు టీజీ 36, 0022 ఒక బస్సు రాగా, నిమిషం వ్యవధిలోనే అంటే మధ్యాహ్నం 2 గంటలకు టీజీ 35 ఓ 0019 నర్సాపూర్ డిపో వచ్చింది, దాని వెనకాలే మరో బస్సు టీ ఎస్ 36 టీ 1579 గజ్వేల్ డిపో బస్సు వచ్చింది. ఇలా వస్తే మూడు పోతే 4 అనే విధంగా ఆర్టీసీ వ్యవహారం తయారై కింది స్థాయిలో ప్రభుత్వ పథకం నీరుగారి పోతుందని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి, ఈ రూట్లో గతంలో మాదిరిగా 20 నిమిషాలకు ఒక బస్సు నడిచే విధంగా చర్యలకు ఉపక్రమించాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.



డ్రంక్ అండ్ డ్రైవ్

కేసులో 30 రోజుల జైలు శిక్ష

- **రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం**
- **మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**
- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

మెదక్ బ్యూరో, నవంబర్ 19 (జనంసాక్షి): మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

వివరాల్లోకి వెళితే.. ఈ నెల 18వ తేదీన నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఏ. రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న నర్సాపూర్‌కు చెందిన వడ్ల అన్నమాచారిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి నర్సాపూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి అతనికి 30 రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఆదేశాల మేరకు శిక్ష పడి న వ్యక్తిని సంగారెడ్డి జిల్లా కందిలోని జైలుకు తరలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జరిమానాలతో పాటు జైలు శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మద్యం సేవించిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమాతో ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం



తంగళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ, నవంబర్ 20 (జనంసాక్షి): నవంబర్ 26 వ తేదీ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ తో పాటు, 4.75 లక్షల నూతన చేయూత పింఛన్లకు అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా నమోదు ప్రక్రియను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. గురువారం ఇందిరమ్మ జయంతి సందర్భంగా సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని, దేశంలోనే తొలిసారిగా ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించే గొప్ప కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎక్స్‌గ్రేషియా వంటి ఆర్థిక సహాయాలు ప్రధానంగా భూమి కలిగిన రైతులకు మాత్రమే పరిమితమయ్యేవని, కానీ ప్రజాపాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఏ వృత్తిలో ఉన్నా, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నామని తెలిపారు. ఈ పథకంలో లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు సంబంధిత ఫారమ్ ద్వారా నమోదు చేసుకుంటే సరిపోతుందని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12 వేల గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీడీవోలు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములై ప్రతి కుటుంబానికి ఈ పథకం చేరేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అదే రోజు రాష్ట్రంలో కొత్తగా నూతన చేయూత పింఛన్లకు అకౌంట్

మిగతా 5లో..

పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

జిల్లా వ్యాప్తంగా 492 బాలల రక్షణ కమిటీలను పునరుద్ధరిస్తాం





మెదక్ బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు నిర్మాతలని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల హక్కులను పరిరక్షిస్తూ, బాలల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారికి సమాన విద్యావ కాశాలు కల్పించాలని, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలలపై వేధింపు లను పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 492 గ్రామా ల్లో బాలల రక్షణ కమిటీలను పునరుద్ధరిస్తామని పేర్కొ న్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్స హించాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రుభిన ఫాతిమా మాట్లాడుతూ.. ప్రతి బాలుడు, బాలిక భయం లేని వాతావరణంలో ఆనందంగా బాల్యాన్ని గడుపుతూ ఉన్నత లక్ష్యాలను సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం బాలల హక్కుల రూపొందించిన పాటను ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రశంసా పత్రం, షీల్డ్ లు అందించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ హరి ప్రసాద్, మెదక్ సీడీపీఓ వెంకట రమణ, ఏసీడీపీఓ సల్మా సుల్తానా, పిడి ఎంఇపిఎంఎ హన్మంతరావు విద్యాశాఖ జ్యోతి సిడబ్ల్యూసి మెంబర్ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, సునీత కొర్రపాటి రాకేష్ ప్లాన్ ఇండియా, ఎన్జీవో రాహుల్, విజన్, ఎన్జీవో కైలాష్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు
ఆర్థిక భరోసానే ఇందిరమ్మ బీమా లక్ష్యం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, నవంబర్ 20 (జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకం లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. పెద్దశంకరంపేట మండల కేంద్రం లో నిర్వహించిన పథకం కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించి, ఆపద సమయంలో కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో షాకిర్ అలీ, సర్పంచ్ జంగం రేణుక పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న మిని టిప్పర్ పట్టివేత

- యజమాని, డ్రైవర్‌పై కేసు..
- మరో మూడు వాహనాలు సీజ్!



రాజోలి, నవంబర్ 20 (జనంసాక్షి): తుంగభద్ర నది ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు, రవాణాశాఖ అసిస్టెంట్ మోటా ర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రామ్ చరణ్ కొరడా ఝుళిపించారు. శుక్రవారం అర్ధరాత్రి రాజో లి పెద్దవాగు బ్రిడ్జి వద్ద వాహన తనిఖీల్లో రిజిస్ట్రేషన్ నంబర్ కూడా లేని మినీ టిప్పర్ పట్టుబడింది. ట్రాలీ నిండా ఇసుకతో వస్తు న్న మినీ టిప్పర్‌ను అధికారులు ఆపి తనిఖీ చేయగా వాహనానికి రిజిస్ట్రేషన్ నంబర్ లేకపోవ డంతో పాటు ఇసుక రవాణాకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలు కూడా లేవని గుర్తించారు. విచారణలో తుంగభద్ర నది నుంచి ఇసుక తరలిస్తున్నట్లు డ్రైవర్ బోయ వీరేష్ తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ ఘటనపై డ్రైవర్ బోయ వీరేష్, యజమాని బోయ రాముడిపై రాజోలి ఎస్సై కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ టి.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరో వైపు సరైన వాహన పత్రాలు లేని రెండు మినీ టిప్పర్లు, కర్ణాటకకు చెందిన లారీని కూడా రవాణా శాఖ అధికారి సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మృతిచెందిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం



చిన్న శంకరంపేట, నవంబర్ 20 (జనంసాక్షి): మండలంలోని గజగట్లపల్లి గ్రామా నికి చెందిన పసుల శంకర్, భార్య పసుల లక్ష్మి 35 సంవత్సరాలు మరణించిన విష యం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రమణ బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల శేఖర్, నాయకులు రెడ్డి ప్రవీణ్, ఐరేని దశరథ్ గౌడ్, ఏనుగుల రాఘవులు, చంద్రయ్య, నర్సాగౌడ్, నర్సింలు, గోపాల్,రాములు, వెంకట్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యయత్నాన్ని అడ్డుకున్న చేర్యాల ఎస్సై

- ప్రాణాలు కాపాడిన ఎస్ఐకి అభినందనల వెల్లువ



చేర్యాల, నవంబర్ 20(జనంసాక్షి): చేర్యాల మండల కేంద్రంలోని చుంచన కోట క్రాస్ రోడ్డు వద్ద జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శుక్రవారం నడిరోడ్డుపై ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేసుకుంటున్న సమ యంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడే ఉన్న ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి వెంటనే స్పందించారు. గోనెసంచులు, కవర్లతో మంటలను ఆర్పి అతడి ప్రాణాలు కాపాడారు. వెంటనే బాధితుడిని అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం సిద్ధిపేట జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ సందర్భంగా వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్న సమయంలో పక్కన స్థానికులు, యువకులు చాలా మంది ఉన్నా ఎవరూ ముందుకు రాకపోవడంతో అటువైపు వెళుతూ గమనించిన ఎస్సై అపూర్వ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చి మంటలు ఆర్పడంతో వ్యక్తి ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడ్డాడు. ఆ వ్యక్తి ప్రాణాలను సాహసం చేసి కాపాడిన ఎస్సై అపూర్వ రెడ్డిని స్థానికులు అభినందించారు.

గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

- ఘనంగా 59వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు
- గ్రంథాలయ వారోత్సవాల విజేతలకు బహుమతుల ప్రదానం
- గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంజయ్య



సంగారెడ్డి బ్యూరో నవంబర్ 20(జనంసాక్షి): జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం గ్రంథలయం వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజులపాటు నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. వారోత్సవాలను పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలతో పాటు ప్రోత్సాహక బహుమతులను కూడా ప్రదానం చేశారు. గ్రధాలయాల్లో పాఠకులకు కావలసిన అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అలాగే విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు కూడా ఉన్నట్లు తెలిపారు. పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చసుకోవాలని కోరారు. అనంతరం ముగింపు వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కార్యదర్శి ఎం. మనోజ్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది లలితాభాయి, రాజ్‌కుమార్, నవీన్, శోభారాణి, కృష్ణమూర్తి, భవితశ్రీ, సరిత, మమత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో కళాశాల విద్యార్థుల
వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి

- 15 మందితో ఎస్ఎఫ్ఐ మెదక్ టౌన్ నూతన కమిటీ ఎన్నిక





మెదక్ బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): మెదక్ జిల్లా కేంద్రంలోని కళాశాల విద్యార్థుల వసతి గృహాలకు ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించి, మెరుగైన వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ టౌన్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత విద్య కోసం జిల్లా కేంద్రానికి వచ్చే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలు ఎంతో కీలకమని అన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి సౌకర్యాలు లేకపోవడం, అద్దె భవనాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం ఆందోళనకరమన్నారు. వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు, పారిశు ద్ధ్యంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రభుత్వం తక్షణమే వసతి గృహాల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి, అవసరమైన స్థలాన్ని కేటాయించి, శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

అనంతరం మహాసభలో 15 మందితో ఎస్ఎఫ్ఐ మెదక్ టౌన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. టౌన్ అధ్యక్షుడిగా సిద్దు, కార్యదర్శిగా రాకేష్, ఉపాధ్యక్షురాలిగా అనుష్క, సహాయ కార్యదర్శిగా నాగమణి ఎన్ని కయ్యారు. మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. నూతన కమిటీ పట్టణంలోని కళాశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మహా సభ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో చరణ్, లక్ష్మీన్, ధనసింగ్, వికాస్, ప్రేమదాస్, ముకేష్, హరికృష్ణ, ప్రసన్న, సౌమ్య, మమత తది తరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఐక్యతకు పిలుపు..

- వార్షికోత్సవ గోడపత్రిక విడుదల



వెల్దండ, నవంబర్ 20 (జనంసాక్షి): తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 21న నిర్వహించనున్న వేడుక గోడపత్రికను శుక్రవారం వెల్దండలో విడుదల చేశారు. జిల్లా మత్స్యకార సొసైటీ డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య ముదిరాజ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లంతా ఐక్యంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని, సంఘటిత శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బస్న మోని లింగం, కృష్ణ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్, మత్స్యకార సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత



రామాయంపేట, నవంబర్ 20 (జనంసాక్షి): రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్‌ను సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా పంపిణీ చేశారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, ఉపసర్పంచ్ బాబు నాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యువత కోసమే టీఆర్ఎస్



గద్వాల, నవంబర్ 20 (జనంసాక్షి):
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తెలంగాణ రాష్ట్ర సమితి నిలుస్తుందని ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆకాష్ కొల్లూర్ అన్నారు. గద్వాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో యువతకు ఆశించిన స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి ఇప్పటివరకు 16 వేల ఉద్యోగాలే భర్తీ చేసిందన్నారు. నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించిందని ఆరోపించారు.
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఆర్డీఎస్, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడంతో ప్రాంత అభివృద్ధి కుంటుపడిందన్నారు. పాలమూరు యూనివర్సిటీలో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీల భర్తీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐటీ కారిడార్, పరిశ్రమలు ఏర్పాటు కాక యువత ఉపాధి కోసం వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో మార్పులు, ఉద్యోగాల కల్పన, యువత భవిష్యత్తు తమ పార్టీ ప్రధాన ఎజెండా అని పేర్కొన్నారు. విద్యావంతులు ఆలోచించి తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జి రఘు, జిల్లా ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కఠిన చర్యలు: ఎస్పి వినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 20 (జనంసాక్షి): జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు, కుల, మత, ప్రాంతీయ విభేదాలను ప్రేరేపించే పోస్టులు, ఇతరుల మనోభా వాలను దెబ్బతీసే విధమైన ఫోటోలు, వీడియోలు షేర్ చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఫేస్ బుక్ ,ఎక్స్,వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే, ఒక వర్గాన్ని కించపరిచే విధమైన పోస్టు లు చేయడం, ఇతరులు చేసిన పోస్టులను ఎలాంటి నిర్ధారణ లేకుండా షేర్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చట్ట రీత్యా నేర మని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే వివాదాస్పద వీడియోలు, ఫోటోలు, సందేశాలను పరిశీలించకుండా ఇతరులకు పంప వద్దని సూచించారు. అభ్యంతరకర మైన పోస్టులను ఫార్వర్డ్ చేసే వారితో పాటు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సహకరించే గ్రూప్ అడ్మిన్ల బాధ్యతను కూడా పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాలను ప్రజలకు ఉపయో గపడే సమాచారాన్ని పంచుకోవడానికి, మంచి కార్యక్రమాల ప్రచారానికి మాత్రమే వినియోగించాలని, వ్యక్తిగత విద్వేషాలు, రాజకీయ, కుల, మతపరమైన విభేదాలను రెచ్చగొట్టడానికి వేదికలుగా మార్చుకోవద్దని సూచించా రు.సోషల్ మీడియా వేదికలపై నిరంతరం నిఘా ఉంచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించా రు. ప్రజలందరూ సామాజిక మాధ్యమాల్లో ఏదైనా పోస్టు చేసే ముందు లేదా ఇతరులకు ఫార్వర్డ్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే సమాచారాన్ని ప్రచారం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు.

పౌరసరఫరాల శాఖ
కమిషనర్ నాగిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జిఎంఆర్

డీలర్ల సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి



పటాన్చెరు, నవంబర్ 20 (జనంసాక్షి): రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నూతన కమిషనర్‌గా ఇటీవల నియమితులైన నాగిరెడ్డిని పటాన్చెరు శాసన సభ్యులు, తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలోని డీలర్ల సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.
శుక్రవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీలర్లకు గౌరవ వేతనం, క్వింటాలుకు 300 రూపాయల కమిషన్, ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ వే బ్రిడ్జిల ఏర్పాటు, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, తదితర అంశాలను అమలు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నాగిరెడ్డి.. ప్రభుత్వంతో చర్చించి డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం, రాష్ట్ర ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్విజ్ పోటీల్లో ముస్లాపూర్ విద్యార్థుల ప్రతిభ



అల్లాదుర్గం, నవంబర్ 20 (జనంసాక్షి): అల్లాదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ లక్ష్మణ్ అధ్యక్షతన మెదక్ జీనియస్ క్వెస్ట్-2026 మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ఆరు పాఠశాలలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 8, 9, 10వ తరగతుల వారీగా నిర్వహించిన పోటీల్లో ముస్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులు మూడు విభాగాల్లోనూ ప్రథమ స్థానాలు సాధించారు. పదో తరగతిలో పి. పూజా శ్రీ, తొమ్మిదో తరగతిలో కార్తిక్, ఎనిమిదో తరగతిలో వైష్ణవి విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, షీల్డులు అందజేశారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్విజ్ మాస్టర్లు పాల్గొన్నారు.

సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం

ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



నంగునూర్, (జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులకు ఏఎంసీ వైస్ చైర్మన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా, రూ. 544 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, రానున్న రోజుల్లో సిద్దిపేటలో కుటుంబ పాలనకు ముగింపు పలికి కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ కుటుంబ బీమాపై అవగాహన



నర్సాపూర్, నవంబర్ 20 (జనంసాక్షి): మండలంలోని చిప్పల్ తూర్తి గ్రామంలో సర్పంచ్ మస్కూరి సుధాకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అర్హతలు, ఆన్‌లైన్ నమోదు విధానంపై ఎంపీడీవో భారతి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు అవగాహన కల్పించారు. అనంతరం ఎల్‌నినో ప్రభావాలు, వర్షాభావం, తాగునీటి కొరతపై వివరించి, నీటి పొదుపు, సంరక్షణకు సూచనలు చేశారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



సదాశివపేట, నవంబర్ 20 (జనంసాక్షి): సదాశివపేట మండలం ఇక్షితబాద్ గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ లబ్ధిదారులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పేదలు సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రేష్మ, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సాయం



నంగునూరు, (జనంసాక్షి): మండలంలోని రాజగోపాల్‌పేటకు చెందిన నిరుపేద యువతి ఆకారం భాగ్య వివాహానికి తిమ్మాయిపల్లికి చెందిన బ్లడ్ ఫౌండేషన్ నిర్వాహకులు రంగధాం భాను ఆపన్నహస్తం అందించారు. తల్లిదండ్రులు లేని ఆ యువతి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న భాను, బంధు మిత్రుల సహకారంతో సమకూర్చిన రూ.5,000 నగదును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, అత్యవసర సమయాల్లో రక్తం, ఆర్థిక సాయం కోసం తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డబ్బేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ విజేతలకు బహుమతులు ప్రదానం



మనోహరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి): మనోహరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల విజేతలకు ఎంఈఓ వెంకటస్వామి బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞానం పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సమకాలీన అంశాలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



- సైబర్ భద్రతా విభాగం డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి
- డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ కొనుగోళ్లు, డిజిటల్ అరెస్టులతో అప్రమత్తత అవసరం



సంగారెడ్డి బ్యూరో నవంబర్ 20(జనంసాక్షి) సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ భద్రతా విభాగం డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సంగారెడ్డిలోని టీటీడబ్ల్యూఆర్ న్యాయ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల ప్రజల ఆశలు, అవసరాలు, భయాలను ఆసరాగా చేసుకుని వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలకు పాల్పడు తున్నారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను తెరవవద్దని, ఓటీపీ, ఏటీఎం పిన్, సీవీవీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. భారీ రాయితీల పేరుతో వచ్చే నకిలీ కొనుగోలు ప్రకటనలు, తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయంటూ చేసే పెట్టుబడి ప్రతిపాదనలను నమ్మవద్దన్నారు.

12వ వార్డులో ఇందిరమ్మ బీమా నమోదు ప్రారంభం



సదాశివపేట, నవంబర్ 20 (జనంసాక్షి):
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ప్రారంభించారు. రేషన్ కార్డులో పేరుండి 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ఆధార్, రేషన్ కార్డుల ఆధారంగా ఆన్‌లైన్ నమోదు చేపట్టారు. నెల రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. అర్హులు ప్రతిరోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పీఎంఆర్ గణేష్ మండపం వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌పీ శారద, మాలె అనిత, డ్వాక్రా మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

కొల్చారంలో 78 మందికి చేయూత పింఛన్లు మంజూరు



కొల్చారం, నవంబర్ 20 (జనంసాక్షి):
అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ అన్నారు. కొల్చారం గ్రామానికి చెందిన 78 మంది అర్హులకు ప్రభుత్వం కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు. మంజూరైన పింఛన్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరిగిందన్నారు. అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి పింఛన్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాణి గోపి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ ప్రభాకర్, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్‌లైన్ క్విజ్ పోటీలు



చిలప్‌చేడ్, నవంబర్ 20 (జనంసాక్షి):
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిలప్ చేడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సాధారణ విజ్ఞానం, విషయ పరిజ్ఞానం, తార్కిక ఆలోచనా శక్తి, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి విఠల్ పర్యవేక్షించగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, దానమూర్తి, నాగరాజు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వం, ఆలోచనా సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

గజగట్లపల్లిలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన



చిన్న శంకరంపేట, నవంబర్ 20(జనంసాక్షి): మండలంలోని గజగట్ల పల్లి గ్రామంలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు పండే పంటలు వేయాలని మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య అన్నారు గజగట్లపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ నాగభూషణం అధ్యక్షతన ఎల్‌నీనో పై గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా డిపిఓ యాదయ్య, వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, ఎంపీడీవో దామోదర్, ఇరిగేషన్ ఏఈ వాసుదేవరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ తిరుమలేష్ ఆర్ఐ రాజు, ఏపీఓ రాజకుమార్, జిపిఓ ఎల్లం, అలాగే వివిధ శాఖల అధికారు లు గ్రామ ప్రజలు ముఖ్యంగా రైతులు పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి సంరక్షణ గురించి గ్రామ ప్రజలకు నీటి పొదుపు పై ప్రతిజ్ఞ చేయించి నీటి యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది రైతులు పొలాలలో పండే పంటలను ఆరుతడి పంటలు వేసుకోవాలని తెలిపారు నీటిని వృధా చేయరాదని రైతులకు తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రధారణ వేడుకల్లో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్



రాయికోడు, నవంబర్ 20 (జనంసాక్షి):
మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ లెక్చరర్ శ్రీశైలం, అనిత దంపతుల పిల్లల నూతన వస్త్రధారణ వేడుకలు శుక్రవారం బృందావన్ గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి...



కొడిపల్లి, నవంబర్ 20 (జనంసాక్షి):
మెదక్ జిల్లా కొడిపల్లి మండలం కొట్టాల గ్రామానికి చెందిన బయికాడి యాదగిరి (32) చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. ఈ నెల 18న చేపల వేటకు వెళ్లిన యాదగిరి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించారు. శుక్రవారం ఉదయం చెరువులో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. భార్య మంజుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

కార్యకర్త అంతిమయాత్రలో పాడె మోసిన ఆవుల రాజిరెడ్డి



చిలప్‌చేడ్, నవంబర్ 20 (జనంసాక్షి):
చిలప్‌చేడ్ మండలం ఫైజాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఘనోరే నాగేష్ శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి గ్రామానికి చేరుకొని భౌతికకాయానికి నివాళులర్పించారు. కార్యకర్త అంతిమయాత్రలో స్వయంగా పాడె మోసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీ రెడ్డి కూడా నాగేష్‌కు నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. అంత్యక్రియల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. నాగేష్ మృతితో ఫైజాబాద్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాద బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



రామాయంపేట, నవంబర్ 20 (జనంసాక్షి):
రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. రామాయంపేట మండలం ఆర్. వెంకటాపూర్ గ్రామానికి చెందిన నడిపోల్ల అరుణ్ కుమార్ గత ఏడాది రోడ్డు ప్రమాదంలో గాయపడగా, వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును గ్రామ సర్పంచ్ యెంకుగారి ఉమ సంజీవ్ రెడ్డి బాధితుడికి అందజేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కొత్తేనుగు యాదగిరి, కారోబర్ రత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా జీఎంఆర్ ఫౌండేషన్



సిర్గాపూర్, నవంబర్ 21 (జనంసాక్షి): సిర్గాపూర్ మండలానికి చెందిన లొద్ద నగేష్ మృతితో బాధలో ఉన్న కుటుంబానికి జీఎంఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుజ్జపు మచ్చేందర్ ఆదేశాల మేరకు మండల సీనియర్ నాయకుడు బసవరాజు పటేల్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు నర్సగౌడ్, సంగమేశ్, వెంకటేశం, నారాయణ, హనుమాన్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో పేదలకు ఆర్థిక భరోసా..

సదాశివపేటలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన జిల్లా డిప్యూటీ కలెక్టర్

సదాశివపేట, నవంబర్ 20 (జనంసాక్షి): ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ఆపద సమయంలో అండగా నిలపడ డమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోనీ ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి అన్నారు. సదా శివపేట పట్టణంలోని 3వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలులో భాగంగా శుక్రవారం దరఖాస్తు ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ కలెక్టర్ పాండు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమా పథకం పోస్టర్లు, కరపత్రాలను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.





ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హు లైన వారందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనం తరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ కుటుం బంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడ కుండా రూ.5 లక్షల జీవిత బీమా అందించడమే ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగినవారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముని పల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరం జీవి, మున్సిపల్ కమిషనర్ శివాజీ, మున్సిపల్ అధికారు లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఊర్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అయూబ్ పాషా రాజీనామా

ఊర్కొండ, నవంబర్ 20 (జనంసాక్షి):



ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. అయూబ్ పాషా తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు, అచ్చం పేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి రాజీ నామా లేఖ అందజేశారు. 1990లో 18 ఏళ్ల వయస్సులో కాంగ్రెస్‌లో చేరిన తాను 35 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో బెదిరింపులు, కేసులను ఎదుర్కొంటూ వివిధ బాధ్యతలు నిర్వర్తించానని తెలిపారు. మండల అధ్యక్షుడి గా నియమితులైన తర్వాత 16 గ్రామాల నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ కార్యక్రమా లను నిర్వహించానన్నారు.

అయితే గత మూడు నెలలుగా మండల కాంగ్రెస్‌లో చోటుచేసుకుంటున్న పరి ణామాలు, అంతర్గత వర్గపోరు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకొని పదవిలో కొన సాగలేనని స్పష్టం చేశారు. వర్గ విభేదాల వల్ల పార్టీకి నష్టం జరగకూడదనే ఉద్దేశంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ కార్యా చరణను త్వరలో ప్రకటిస్తానన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత

అర్హులైన వారంతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నడిగడ్డ, నవంబర్ 20 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం గద్వాల మున్సి పాలిటీలోని జమ్మిచేడు 4, 5వ వార్డుల కార్యాలయంలో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబానికి ఆర్థిక ఆధారమైన సంపాదించే వ్యక్తి అనుకోని కారణాలతో మరణిస్తే ఆ కుటుంబం ఇబ్బందులు పడకుండా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. తొలుత రేషన్ కార్డు ఉన్న కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నామని, తదుపరి దశల్లో రేషన్ కార్డులు లేని అర్హు లకూ అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. నమోదు సమయంలో రేషన్ కార్డు నంబర్ చెబితే సరిపోతుందని, జిరాక్స్ పత్రాలు అవసరం లేదన్నారు.



నమోదు ప్రక్రియ నెల రోజుల పాటు కొనసాగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు, పట్టణాల్లో వార్డు కార్యాలయాలు, ప్రత్యేక శిబిరాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రైతు బీమా, నేతన్న చేయూత తదితర పథకాలు యథావిధిగా కొనసాగు తాయని వివరించారు. కుటుంబ సభ్యులు, ఆధార్, నామి నీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి పథకం పై అవగాహన కల్పించి అర్హులందరూ నమోదు చేసు కునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయలక్ష్మి, కమిషనర్ జానకిరామ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి 5 లక్షల
జీవిత బీమాతో ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం

ఈ నెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అదే రోజు రాష్ట్రంలో కొత్తగా నూతన చేయూత పింఛన్లకు అకౌంట్ లో డబ్బు లు లబ్ధిదారులకు జమ ప్రభుత్వం వేస్తుంది. వికలాంగు లకు, అర్హులైన వారికి వివిధ రకాల ఉపకారణాలను అందించేందుకు అలెంకో ఆధ్వర్యంలో వికలాంగులకు వివిధ రకాల ఉపకారణాలు అందించేందుకు చేపట్టిన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల లో కలెక్టర్ హైమావతి, స్పెషల్ ఆఫీసర్, హుస్నాబాద్ ఆర్ డి ఓ, స్థానిక తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, పార్టీ జిల్లా నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్, ఏ ఎం సీ చైర్ పర్సన్ బోయిని నిర్మల – జయరాజు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడ క్విజ్ పోటీలు

చిన్నశంకరంపేట, నవంబర్ 20 (జనంసాక్షి): విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడ క్రేజ్ పోటీలు ఎంతో ఉపయోగమని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీవీబీలో నిర్వహించిన క్రీజ్ పోటీలు నిర్వహించగా, ఉన్నత పాఠ శాల శంకరంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్వయంగా పరిశీలించారు.

మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్ ప్రోగ్రామ్ ను మెదక్ జిల్లా కలెక్టర్ గారు సందర్శించడం జరిగింది. క్విజ్ కాంపిటీషన్ నిర్వహణ విధానాన్ని తెలుసుకోవడం జరి గింది. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దీప్లా రాథోడ్,కేజీబివి ఎస్ ఓ గీతా, క్విజ్ మాస్టర్లుగా ప్రభు, ఆంజనేయులు, రవి, టెక్నికల్ సపోర్ట్ నవీన్, సందీప్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

పంచాయతీ భవనం
ప్రారంభంలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీజేపీ ఆగ్రహం

కేంద్ర నిధులతో నిర్మించిన భవనాన్ని బీఆర్ఎస్ నాయకులే ప్రారంభించడంపై అభ్యంతరం

కొల్చారం, నవంబర్ 20 (జనంసాక్షి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామం లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్స వంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆరోపించారు. ఈ ఘటనను ఖండిస్తూ శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించే సమయంలో ప్రభుత్వ ప్రోటోకాల్ పాటించ కుండా, గ్రామ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారు లకు తగిన గుర్తింపు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులే ప్రారంభించడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధ మని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని, తుక్కాపూర్‌లో పంచాయతీ భవనంతో పాటు సీసీ రోడ్లు, మహిళా సమా ఖ్య భవనం, డ్రైనేజీ వ్యవస్థ వంటి అభివృద్ధి పనులకు కేంద్ర నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల్లో కేంద్రం పాత్రను



గుర్తించకుండా రాజకీయ స్వార్థంతో వ్యవహరించడం సమంజసం కాద న్నారు.

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఏ ఒక్క పార్టీకి చెందినవి కావని, ప్రజల సొమ్ముతో ప్రజల ప్రయోజనాల కోసం చేపట్టేవని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్య క్రమాల్లో ప్రోటోకాల్ అనేది వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు సంబంధించినది కాదని, అది పరిపాలనా విధానమని అన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందని తెలిపారు. తుక్కాపూర్ ఘటనపై సంబంధిత అధి కారులు స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కొల్చారం మండల బీజేపీ అధ్యక్షుడు హరీష్, ప్రధాన కార్యదర్శులు గిరి, రవికాంత్, ఉపాధ్య క్షుడు వెంకట్, బీజేవైఎం నాయకులు సతీష్ కుమార్, హర్షవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, గిరిజన మోర్చా నాయకులు పూల్ సింగ్, అంజి, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉడిత్యాల గ్రామంలో దశాబ్దాల నీటి సమస్యకు పరిష్కారం!

సొంత ఖర్చులతో బోరు వేయించి మోటారు ఏర్పాటు చేసిన అభిమన్యు రెడ్డి!

బాలానగర్, నవంబర్ 20(జనంసాక్షి): బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులు, అయ్యప్ప మాలధారులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక నీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామానికి చెందిన చెంచు అభిమన్యు రెడ్డి తన సొంత ఖర్చులతో గత నెలలో బోరు వేయించగా, శుక్రవారం అందుకు మోటారు బిగించి అధికారికంగా ప్రారంభించారు.

గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో నిత్యం జరిగే పూజా కార్యక్రమాలు, అయ్యప్ప స్వామి భజనలు, అన్నదాన కార్యక్రమాల సమయంలో నీటి కోసం భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్యను గుర్తించిన అభిమన్యు రెడ్డి సొంత ఖర్చులతో బోరు వేయించి, భక్తులకు అవసరమైన నీటి సదుపాయం కల్పించేందుకు ముందుకొచ్చారు.



తాజాగా బోరుకు మోటారు ఏర్పాటు చేయడంతో దేవా లయ అవసరాలతో పాటు భక్తులు, గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తు లు, అయ్యప్ప స్వామి భక్తులు అభిమన్యు రెడ్డి చేసిన సేవను అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతతో దేవాలయానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా నీటి సదుపాయం కల్పించడం పట్ల గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

చేర్యాల, నవంబర్ 20(జనంసాక్షి): షూటింగ్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి టీముకు చేర్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పోలోజు నరసింహాచారి తెలి పారు. శుక్రవారం ముస్త్యాలలోని మోడల్ స్కూల్లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులు వేచరేణి కృష్ణ, హర్షిత్, ఎల్. అక్షిత్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ లను శుక్రవారం కళాశాలలో



ప్రిన్సిపాల్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి, జూని యర్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్‌లతో పాటు అధ్యాప కులు అభినందించారు.

కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లోకి 60 మంది యువకులు!

మాజీ కౌన్సిలర్ సరాఫ్ శ్యామ్ ఆధ్వర్యంలో గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట, నవంబర్ 20 (జనంసాక్షి): రామాయంపేట పట్టణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ సరాఫ్ శ్యామ్‌తో పాటు సుమారు 60 మంది కాంగ్రెస్ పార్టీ యువకులు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకున్నారు.

మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీశ్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీశ్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, యువకులు బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు. రామాయంపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్‌రావు, కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, ఉమామహేశ్వర్, ఆసనొద్దీన్, అహ్మద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూరీత్యా నాయక్ తండాలో ఇందిరమ్మ గృహప్రవేశం





సిర్గాపూర్, నవంబర్ 20 (జనంసాక్షి): సిర్గాపూర్ మండలం సూరీత్యా నాయక్ తండాలో ఇందిరమ్మ గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ (DCC) అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొని గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు (సర్పంచ్), వాసర్ సర్పంచ్ హన్మంత్ రావు, చందర్ నాయక్ తండా సర్పంచ్ పులుసింగ్, సంగ్రామ్, యెషప్ప, కృష్ణ, జైరాజ్, విట్టల్ రెడ్డి మరియు తండావాసులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



చేర్యాల/మద్దూరు, నవంబర్ 20 (జనంసాక్షి): సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లద్నూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, విద్యావేత్త ప్రతికంఠ రామ్మూర్తి, చిలుక బాబు ఇటీవల మృతి చెందడంతో జనగామ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొమ్మూరి తరపున కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు దాసరి పద్మారెడ్డి, రామడుగు బాలరాజు, జీడికంటి సురేష్, భూషణమైన రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కల్లు పట్టివేత



గద్వాల, నవంబరు 20 (జనంసాక్షి): గద్వాల పట్టణంలోని గంజిపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన 39 లీటర్ల కల్లును ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం గుర్తించి ధ్వంసం చేసిం ది. ఈ ఘటనలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి లింగాచారి తెలిపారు.

జిల్లాలో అక్రమ కల్లు, నాటుసారా తయారీ, నిల్వ, విక్రయాలపై నిరంతరం దాడులు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే కల్తీ కల్లు వ్యవహారంలో ప్రభుత్వాలు అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు.

కల్తీ మద్యం, అక్రమ నిల్వలపై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. రసాయనాలు కలిపిన కల్తీ కల్లు తాగడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, అందుకే ఇలాంటి అక్రమ దందాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రించే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా అక్రమ కల్లు విక్రయాలు జరిగితే వెంటనే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యం అండగా జిఎంఆర్ ఫౌండేషన్

మిర్మన్‌పేట్‌లో నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ



కల్వకుర్తి, నవంబర్ 20 (జనంసాక్షి): కల్వకుర్తి మండలం మిర్మన్‌పేట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పొన్న అనుషమ్మ కుటుంబానికి జిఎంఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుత్తపు మచ్చేందర్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

రాజకీయాలకు అతీతంగా సేవే లక్ష్యంగా జిఎంఆర్ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని చెప్పారు. గుత్తపు మచ్చేందర్ నాయకత్వంలో ప్రజాసేవే పరమావధిగా ఫౌండేషన్ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, మాజీ వార్డు మెంబర్ సాయిలు, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ సాగర్, బొక్క సాయిలు, పొన్న సాయిలు, బొక్క చిన్న సాయిలు, బొక్క రాములు, అవిటి సాయిలు, కుమ్మరి భూమయ్య, కూలి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ



గద్వాల, నవంబర్ 20 (జనంసాక్షి): గద్వాల నదీ అగ్రహారంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గోవర్ధన్ రెడ్డిని ప్రధానోపాధ్యాయుడు నరేష్ తిరుమల అభినందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉందని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణతోనే అధిక దిగుబడులు

- ఎరువుల సమతుల్య వినియోగం, పంట మార్పిడితో నేల ఆరోగ్యంపదిలం
- వ్యవసాయ అధికారి నరేందర్
- ముకర్లబాద్ గ్రామంలో ఖేత్ బచావో అభియాన్‌పై రైతులకు అవగాహన



మహమ్మదాబాద్,నవంబర్ 20(జనంసాక్షి): భూసారాన్ని పరిరక్షించుకుంటూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ అధికారి నరేందర్ రైతులకు సూచించారు. శుక్రవారం మహమ్మదాబాద్ మండలం ముకర్లబాద్ గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేంద్రియ,రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని, అధికంగా యూరియా వాడితే నేల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. యాసంగిలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యమిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి మైబయ్య,మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో నరేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి నరేందర్, ఏఈవో నికిత, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు

- అలరించిన గరుడన్ పరవ, కేరళ సంప్రదాయ వాయిద్యాలు
- భక్తిశ్రద్ధలతో సాగిన ఉత్సవ మూర్తుల శోభాయాత్ర
- హోమాలు, 108 కలశాలతో మహాభిషేకం





అమీన్‌పూర్, నవంబర్ 20 (జనంసాక్షి): పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి జరిగిన విగ్రహ ఊరేగింపు అందరిని ఆకట్టుకుంది. గురువారం రాత్రి బీరంగూడ కమాన్ నుంచి గుట్టపై ఉన్న అయ్యప్ప ఆలయం వరకు ఉత్సవ మూర్తులతో కన్నులపండువగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ ఊరేగింపులో కేరళ సంప్రదాయ కళారూపమైన 'గరుడన్ పరవ' ప్రదర్శన, సంప్రదాయ వాయిద్యాల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల విన్యాసాలు, మంగళవాయిద్యాలు, భక్తుల అయ్యప్ప నామస్మరణలతో బీరంగూడ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శుక్రవారం తెల్లవారుజాము నుంచే వేదపండితుల ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మంగళవాద్య సేవ, వేదపారాయణం, గణపతి పూజ, పుణ్యాహవచనం అనంతరం వివిధ దేవతా మూర్తులకు సంబంధించిన మూలమంత్ర హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ సర్వదేవతా మూర్తులకు మహాస్నపన కార్యక్రమం కనులపండువగా సాగింది. 108 ద్రవ్య కలశాలతో అభిషేకం, పంచామృతాది, పంచగవ్యాది స్నపనాలతో పాటు జలాధివాసం భక్తిశ్రద్ధలతో జరిపించారు.





అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు

- గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య
- శంషుద్దీన్‌పూర్‌లో ఇందిరమ్మ నూతన గృహ ప్రారంభం

రాయికోడు, నవంబర్ 20 (జనంసాక్షి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో అర్హులందరికీ ఇందిరమ్మ నూతన గృహాలను మంజూరు చేయనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని శంషుద్దీన్ పూర్ గ్రామానికి చెందిన భారతమ్మ మల్లేష్ నూతన గృహాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేదార్నాథ్ పాటిల్, మాజీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ అర్హత గల వారూ అందరూ ఇందిరమ్మ గృహాలు నిర్మించుకున తలుచుకుంటే వారికి వెంటనే మంజూరు చేయనున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. అనంతరం అతిథులందరికీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయం చైర్మన్ సతీష్ కులకర్ణి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, నాయకులు జి.విట్టల్, సంతోష్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతన జీవో ఇచ్చారు.. అమలు మరిచారు

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. రెహమాన్

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): ప్రభుత్వం కనీస వేతనాలకు సంబంధించి జీవోలు విడుదల చేసినప్పటికీ వాటి అమలును విస్మరించిందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. రెహమాన్ విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, రోగుల సంరక్షణ, భద్రతా సిబ్బంది, పర్యవేక్షకులకు కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.



రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రి కార్మికులు చేపడుతున్న నిరవధిక ఆందోళనలో భాగంగా గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ఆర్. పాండుకు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు దశాబ్దాలుగా కనీస వేతనాలు లేక తీవ్ర శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు కేవలం రూ.11,500 వేతనంతో కార్మికుల కుటుంబాలు ఎలా జీవిస్తాయని ప్రశ్నించారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ ప్రయోజనాలు కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. గడువు ముగిసిన ఏజెన్సీలను రద్దు చేసి, కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని, పనిభారం తగ్గించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి శాఖ యూనియన్ నాయకులు డి.జాన్, సుధాకర్, మల్లేశం, వెంకట్, డీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం కిరణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక నారాయణపేటలోని చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ హోమ్‌లోని బాలికలు వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వాటిలో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచిన చిన్నారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. అదే విధంగా చిల్డ్రన్ హోమ్‌లోని చిన్నారులందరికీ కొత్త దుస్తులను బహూకరించి, వారిలో ఆనందోత్సాహాలను నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పిల్లలు విద్యతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎల్.రాజేందర్ గౌడ్, డి.పి.ఆర్.ఓ.రషీద్ డీసీపీఓ కరిష్మా, తిరుపతయ్య, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ శివలీల, శ్వేత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ముగ్గురు విద్యార్థులు ముందంజ



పాపన్నపేట, నవంబర్ 20 (జనంసాక్షి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్విజ్ పోటీలు కీలకమని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మెదక్ జిల్లా స్థాయి క్విజ్ పోటీ 2026లో భాగంగా పాపన్నపేట జడ్పీ పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ సమక్షంలో ఈ పోటీ నిర్వహించారు. మండల స్థాయిలో ముగ్గురు విద్యార్థులు 10వ తరగతి నుండి నేహా, 9వ తరగతి నుండి అశ్రుత్, 8వ తరగతి నుండి మచ్చేందర్ ప్రతిభ కనబరిచి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తదితరులు ఉన్నారు .

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు భుజరంపేట విద్యార్థిని ఎంపిక

కౌడిపల్లి నవంబర్ 20 (జనంసాక్షి): మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం భుజరంపేట గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని కే. పూజ, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఎస్జీఎఫ్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీల్లో మెదక్ జిల్లా తరపున పూజ పాల్గొంది. ఈ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.



త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పూజ పాల్గొననుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, పీఈటీ శేఖర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని పూజను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు.

పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ..

- ఆపద సమయంలో బాధితులకు ఆర్థిక భరోసా..
- గాధిర్యాల్‌లో నలుగురికి రూ.86,500 విలువైన చెక్కులు పంపిణీ..

మహమ్మదాబాద్, నవంబర్ 20 (జనంసాక్షి): ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోం దని,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి.చంద్రయ్య, గాధిర్యాల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇ.వెంకటయ్య, ఉపాధ్యక్షుడు టి.రాములు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందే నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న తరు ణంలో సీఎం సహాయనిధి ఆర్థికంగా ఎంతో ఊరట నిస్తోందని పేర్కొన్నారు. శుక్రవారం మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో సీఎం సహాయనిధి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబా లకు అందజేసిన సందర్భంగా వారు మాట్లాడారు. పేదలు ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్యం కోసం అప్పులు చేసి ఆర్థికంగా చితికిపోకుండా ప్రభుత్వ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన నలుగురు అనారోగ్య బాధితులకు మొత్తం రూ.86,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆపద సమయంలో ఆర్థిక చేయూతనందించిన,కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కొత్తపేట శ్రీనివాసులు,ఎన్ అంజి, సోమ్లా, కె శ్రీనివాసులు, హన్మంత్, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- బాలలకు అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ఆత్మవిశ్వాసంతో వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి బాలలకు సూచించారు. సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి బాలసదన్‌లో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైతన్య రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుతూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. బాలసదన్‌లో ఉంటున్నామనే ఆత్మన్యూనతా భావాన్ని వీడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.



ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి: గట్టు తిమ్మప్ప

గద్వాల నడిగడ్డ, నవంబర్ 20 (జనంసాక్షి): గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గట్టు తిమ్మప్ప ముఖ్య అతిథిగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థుల భవిష్యత్తుకు పుస్తక పఠనం ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ల వినియోగానికి పరిమితం కాకుండా పుస్తకాలు చదవడానికి సమయం కేటాయించాలని సూచించారు. పుస్తక పఠనంతో జ్ఞానం, ఆలోచనా శక్తి, భాషా పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని తెలిపారు.

నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడమే గ్రంథాలయ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమన్నారు. వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, ముగ్గులు, క్విజ్ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. వ్యాసరచనలో స్నేహ మొదటి, అభి శేఖర్ రెడ్డి, హారిక ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. చిత్రలేఖనం, ముగ్గులు, క్విజ్ పోటీల విజేతలను కూడా సత్కరించారు. బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డులో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మొదటి స్థానం సాధించింది. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాధాకృష్ణ, ఇతర ప్రముఖులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ

కమిషనర్‌ను కలిసిన రేషన్ డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు

మెదక్ బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వై. నాగిరెడ్డిను శుక్రవారం తెలంగాణ సివిల్ సప్లై భవన్‌లో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. డీలర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, గౌరవ వేతనం, కమీషన్ పెంపు తదితర అంశాలపై చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో



ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, నిరంతరం సేవలందిస్తున్న రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని ఆనంద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

గీతంలో ఈనెల 23 నుంచి 28 వరకు

క్వాంటం టెక్నాలజీపై అధ్యాపక వికాస కార్యక్రమం

భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం, క్వాంటం మిషన్ సహకారంతో శిక్షణ

పటాన్చెరు, నవంబర్ 20 (జనంసాక్షి): అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీస్‌లో సైద్ధాంతిక అవగాహన, పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించడానికి ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డి.పి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 23 నుంచి 28 వరకు నిర్వహించనుంది. క్వాంటం సెంటర్, జాతీయ క్వాంటం మిషన్, భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగాల సహకారంతో, గీతం స్కూల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఎస్ఈ), కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాలు దీనిని నిర్వహిస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో, క్వాంటం కంప్యూటింగ్, అల్గారిథమ్స్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, క్రిప్టోగ్రఫీ, ఎర్రర్ కరెక్షన్, క్విస్కిట్ ఉపయోగించి ఆచరణాత్మకంగా వినియోగించడానికి నేర్చుకునే అంశాలుంటాయి. నిపుణుల ఉపన్యాసాలు, ముఖాముఖి చర్చలు, ప్రదర్శనలు, ప్రాక్టికల్ సెషన్ల ద్వారా ఈ ఎఫ్.డి.పి. సైద్ధాంతిక అంతర్దృష్టులను, ఆచరణాత్మక అనుభవాల కలయికను అందిస్తూ, అంతర్-విభాగ పరిశోధన, విద్యా సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.

ఐసీటీఎస్-టీఐఎఫ్ఆర్ బెంగళూరు ప్రొఫెసర్ జైకుమార్ రాధాకృష్ణన్, ఐఐటీ ఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ వెంకట వివేక్ కుమార్ కొప్పుల, కెనడాలోని వాటర్లూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ అశ్విన్ నాయక్, హైదరాబాదులోని బిట్స్ పిలానీకి చెందిన ప్రొఫెసర్ తులసి మోహన్ మొల్లి, డాక్టర్ టి.ఎస్.ఎల్. రాధిక, విప్రోకు చెందిన కె.ఎస్.వి. అనురాగ్ వంటి ప్రముఖ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. మరిన్ని వివరాల కోసం ఎఫ్.డి.పి. సమన్వయకర్త డాక్టర్ ఎల్. శ్రీనివాస చక్రవర్తిని 9866656855 ను, లేదా quantumcenter@gitam.eduకు ఈమెయిల్ చేయడం ద్వారా సంప్రదించాలి.

ఇందిరమ్మ బీమా దరఖాస్తులను పారదర్శకంగా నమోదు చేయాలి: కలెక్టర్ కె.హైమావతి

నంగునూరు, (జనంసాక్షి): అర్హులైన ప్రతి కుటుంబానికి 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అందేలా దరఖాస్తుల నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంగునూరు మండలం పాలమాకుల రైతు వేదికలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జిల్లాలో



లాంఛనంగా ప్రారంభించిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా లభిస్తుందన్నారు. లబ్ధిదారుల ఆధార్, రేషన్ కార్డు వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలానా మొయిజుద్దీన్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు

- ఈ నెల 22న ప్రారంభం కానున్న పోటీలు

కోహీర్, నవంబర్ 20 (జనంసాక్షి): కోహీర్ పట్టణంలో హజ్రత్ మౌలానా మొయిజుద్దీన్ తుర్కీ (రహె.) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న పోటీల్లో వివిధ జట్లు పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వాహకులు కోహీర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై తొలి మ్యాచ్‌ను ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐకమత్యం పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయడమే టోర్నమెంట్ లక్ష్యమన్నారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు.



మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెద్ద శంకరంపేట్, నవంబర్ 20 (జనంసాక్షి): పెద్ద శంకరంపేట్, మండల గ్రామాల అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన వైద్య ఖర్చుల చెక్కులను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. పెద్ద శంకరంపేట్ మండలం శివాయపల్లికి చెందిన సంగయ్యకు రూ. 29,000, టెంకట్టికి చెందిన కోణం లచ్చమ్మకు రూ. 15,000, మల్కాపురం (గట్టు కింది తండా)కు చెందిన మునోత్ చాందికి రూ. 23,000, గుట్టిముక్కలకు చెందిన రాజులుకు రూ. 9,500, చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేష్ గౌడ్, అలుగుల సత్యనారాయణ, రమేష్, దత్తు, సుభాష్ చంద్రబోస్, శంకర్ గౌడ్, అంజయ్య, జుక్కల్ సర్పంచ్ శ్యామయ్య, నాందేడ్ శివకుమార్, రాములు, మల్లేశం, ప్రవీణ్, శ్రీశైలం, శ్రీనివాస్, నగేష్ సెట్, గోపాల్, రాజు నాయక్, రవి నాయక్, మాల్గొండ, సద్దాం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ తిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం రూ. 24,66,640లు

మల్దకల్, నవంబర్ 20(జనంసాక్షి): ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ ఆదాయం రూ. 24,66,640 లక్షల ఆదాయం లభించిందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం దేవాలయం ఆవరణలో జరిగిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. గత సంవత్సరం రూ. 21,82,936 రాగా ఈసారి రూ. 2,83,704 లక్షలు అధికంగా వచ్చిందని వారు తెలిపారు. అలాగే చింతలముని దేవాలయం హుండీ ఆదాయం రూ. 26,141 వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎస్ సేవాసమితి సభ్యులు 125 మంది అభిలాష్ ఆధ్వర్యంలో హాజరై హుండీ లెక్కించారు. అనంతరం వారికి దేవాలయ చైర్మన్ ఈవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,ఎస్ వి ఫంక్షన్ హాల్ పట్వారి అరవింద రావు,చంద్రశేఖర రావు,బాబురావు,ఆరగిద్ద రాముడు,పద్మారెడ్డి దేవాదాయ శాఖ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కుటుంబాలకు భరోసా ఇందిరమ్మ జీవిత బీమా



గుండుమల్, నవంబర్ 20 (జనంసాక్షి): గుండుమల్ మండలం ముదిరెడ్డిపల్లిలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకిరెడ్డి విక్రమ్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హులందరూ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఒంటరి మహిళలు, పురుషులకు ఈ పథకం వర్తించదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థిని హయాతి

ఖిల్లా ఘనపురం, నవంబర్ 20 (జనంసాక్షి): మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని హయాతి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 3వ తేదీన వనపర్తి జిల్లాలో నిర్వహించిన అండర్-14 ఎస్జీఎఫ్ పాఠశాల క్రీడా పోటీల్లో హయాతి తన ప్రతిభను కనబరిచింది. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో వనపర్తి జిల్లా తరపున హయాతి పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఎస్ఓ లలిత, పీఈటీ చిట్టెమ్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.



మారుమూల గ్రామాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యం

- శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లర్న్ ఆధ్వర్యంలో ఐఐటీ సదస్సు



ఊర్కొండ, నవంబర్ 20 (జనంసాక్షి); ఊర్కొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య ఐఐటీ, జేఈఈ, నీట్ అకాడమీలో ఆల్ ఇండియా శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లర్న్ ఆధ్వర్యంలో ఐఐటీ సదస్సు నిర్వహించారు. భవిష్యత్ తరాల విద్యార్థులకు రోబోటిక్, ఏరోనాటికల్ వంటి అంశాల పట్ల అవగాహన ఉండాలని సూచించారు. ఇందులో భాగంగా రోబోటిక్ ఎగ్జిబిషన్ ప్రదర్శించి విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్ఫినిటీ లర్న్ సభ్యులు లిఖిత్, కార్తీక్, ట్వింకిల్, ఆశిష్, దేవికా పాల్గొని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన దాదాపు 200 మంది కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ వేంకట బాల్ రామయ్య విద్యా సంస్థల కరస్పాండెంట్ సామల బాల్ రాజు మాట్లాడుతూ, రాబోయే కాలంలో విద్యార్థులు నిత్య నూతనంగా విద్యను అభ్యసించాలని, అందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు. మారుమూల గ్రామాలకు కూడా ఉన్నత స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతోనే శ్రీ వేంకట బాల్ రామయ్య ఐఐటీ, జేఈఈ, నీట్ అకాడమీ ముందుకు వెళుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపల్ కృష్ణా రావు , శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల ప్రిన్సిపల్ జార్జ్ జోసెఫ్ , వైస్ ప్రిన్సిపల్ రామ్ పెరుమాండ్ల, లెక్చరర్లు, పలు పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ బీమా..

- కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి ఆర్థిక భరోసా
- వెన్నచేడ్ గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య



గండీడ్, నవంబర్ 20 (జనంసాక్షి): నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు,ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఎంతో దోహదపడుతుందని గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య అన్నారు.గండీడ్ మండల పరిధిలోని,వెన్నచేడ్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వాల్ పోస్టర్‌ను సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే నిరుపేద కుటుంబాలకు ఈపథకం కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ఈపథకం తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని స్పష్టంచేశారు.పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరవేయడమే తన ధ్యేయమని అన్నారు.గ్రామ ప్రజల సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చెన్నకేశవులు,పులిందర్ రెడ్డి,వార్డు సభ్యులు సాయిలు, చెన్నయ్య, శ్వేత, అంజమ్మ, శ్రీనివాస్, మాసయ్య, రావణ్, నందు, రాములు, పాల్గొన్నారు.

ప్రజల శుభకార్యాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వివాహ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.. మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సత్కారం

వనపర్తి బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పలు శుభకార్యాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాల్లో



పాల్గొన్నారు. నూతన వ్యాపార సంస్థను ప్రారంభించి, మెడికల్ సీటు సాధించిన విద్యార్థినిని సత్కరించారు. వనపర్తి పట్టణంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో తన వ్యక్తిగత కార్యదర్శి బుచ్చన్న నాయుడు కుమార్తె



వివాహానికి సతీమణి శారదారెడ్డితో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కేటీఆర్ నగర్‌లో





నిరంజన్ యాదవ్ ఏర్పాటు చేసిన నూతన సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు. స్థానికంగా వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పట్టణ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

పట్టణంలోని మూడో వార్డుకు చెందిన శ్రీలత–బాల రాజ్, నాగేంద్రమ్మ–ఎల్లయ్య దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు హాజరై నూతన వస్త్రాలు అందజేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకు రూ. 5 లక్షల ఆర్థికసాయంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే వనపర్తి పట్టణంలోని పలు ఫంక్షన్ హాళ్లలో, పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను



ఆశీర్వదించారు. పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో బోడి లక్ష్మీనారాయణ కుమార్తె నందిని ప్రధానం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అమ్మపల్లి గ్రామానికి చెందిన బోయిని భవ్యశ్రీ ఆసిఫాబాద్‌లో మెడికల్ సీటు సాధించడంపై ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. శాలువాతో



సత్కరించి, ఉన్నత చదువులు అభ్యసించి వైద్య రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యాపరంగా అవసరమైన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఆసర చేయూత పెన్షన్లు పంపిణీ

తూప్రాన్, నవంబర్ 20 (జనంసాక్షి): అర్హులైన వారికి. ఆసరా చేయూత పెన్షన్లు అందిస్తున్నట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో 3వ వార్డు ఆసరా చేయూత





పంపిణి పత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ రజిని రవీందర్ గౌడ్ గారు, 3వ వార్డు కౌన్సిలర్ భైరం సత్య లింగం, కౌన్సి లర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె బడి నుంచి పరిశోధనల ప్రపంచానికి..

- **80 మంది విద్యార్థుల విజ్ఞాన యాత్ర!**



రాజాపూర్, నవంబర్ 20 (జనంసాక్షి): కృషి, పట్టుదల ఉంటే గ్రామీణ విద్యార్థులు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని రాజాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర నిరూపించింది. పీఎం శ్రీ పథకంలో భాగంగా రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యవసాయ, సమాచార సాంకేతిక వృత్తి విద్య అభ్యసిస్తున్న 80 మంది విద్యార్థులు హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థను సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఔషధ మొక్కలు, నూతన పంట వంగడాలు, మొక్కల పెంపకం కేంద్రం, జీవవైవిధ్య ఉద్యానవనాన్ని పరిశీలించి వ్యవసాయ పరిశోధనలు, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పొందారు. అలాగే కృత్రిమ మేధస్సు (ఏఐ), ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ రంగంలో తీసుకొస్తున్న మార్పులను శాస్త్రవేత్తలు వివరించారు.

పాఠ్యాంశాలకు అదనంగా క్షేత్రస్థాయి విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఈ పర్యటన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాం సుందర్, ఎల్లయ్య, మోసజెస్, తిరుపతమ్మ, అరుంధతి, వెంకటమ్మ, జ్యోతి, ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డుపై ధాన్యం కుప్పలు.. మరో యువకుడి నిండు ప్రాణం బలి

- **రోడ్డుపై వరి ధాన్యం ఆరబెట్టడమే ప్రమాదానికి కారణం**

ఖిల్లా ఘనపురం, నవంబర్ 20 (జనంసాక్షి): రోడ్డుపై వరి ధాన్యం కుప్పలు ఆరబెట్టడంతో మరో యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన ఖిల్లా ఘనపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రం సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొంకాల రామాంజనేయులు (26) గురువారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో తన పల్సర్ మోటార్ సైకిల్ (నంబర్ AP 07 DC 7941)పై పామిరెడ్డిపల్లి నుంచి ఖిల్లా ఘనపురం వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలోని బ్రిడ్జి వద్ద రోడ్డుపై ప్రమాదకరంగా ఆరబెట్టిన వరి ధాన్యం కుప్పలను గమనించకపోవడంతో బైక్ అదుపుతప్పి ధాన్యం కుప్పల వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో రామాంజనేయులుకు తలకు తీవ్ర గాయాలయ్యాయి.

వెంటనే 108 అంబులెన్స్ ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఈ ఘటనపై మృతుడి తండ్రి కొంకాల బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోడ్డుపై వరి ధాన్యం కుప్పలు ఆరబెట్టి ప్రమాదానికి కారణమైన నలుగురు గ్రామస్తులపై ఖిల్లా ఘనపురం ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





మృతుడు రామాంజనేయులుకు భార్య రాధతో పాటు ఇద్దరు కుమార్తెలు అర్షిత (3), పూర్ణిమ (1) ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన యువకుడు మృతి చెందడంతో పామిరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కార్మికుల పోరాటంతో వేతనం రూ.20,243కు పెంపు

- **కనీస వేతనం రూ.26 వేలు సాధించే వరకు పోరాటం: సీపీఐ నేత రమేష్**



వనపర్తి రూరల్, నవంబర్ 20 (జనంసాక్షి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ఎనిమిది రోజుల నిరంతర పోరాటం ఫలితంగా ప్రభుత్వం వేతనాలను రూ.11,500 నుంచి రూ.20,243కు పెంచేందుకు అంగీకరించిందని సీపీఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ తెలిపారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల ఐక్య పోరాటానికి ఇది తొలి విజయమని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ నాయకులు డీఎంఈ వాణితో జరిపిన చర్చలు సానుకూల ఫలితాన్నిచ్చాయని తెలిపారు. పెరిగిన వేతనంలో జీపీఎఫ్‌కు రూ.1,800, ఈఎస్ఐకి రూ.152 మినహాయించగా కార్మికులకు నెలకు రూ.18,291 చేతికి అందుతుందన్నారు.

అయితే కనీస వేతనం రూ.26 వేలు, నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ పర్వదినాల సెలవులు, 20 వేతనంతో కూడిన సెలవులు, రెండు జతల దుస్తులు, నెల వేతనం బోనస్‌గా ఇవ్వాలన్న డిమాండ్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి డీఎంఈ హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆందోళనను తాత్కాలికంగా విరమించినట్లు వెల్లడించారు. డిమాండ్లు పరిష్కరించకపోతే మరోసారి పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

బాలల జీవితాన్ని తీర్చిదిద్దేది విద్యాలయాలే: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





గద్వాల నడిగడ్డ, నవంబర్ 20 (జనంసాక్షి): విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషిచేయాలని, బాలల జీవితాన్ని తీర్చిదిద్దేది విద్యాలయాలేనని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన బాలల వారోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగాయి. 'మై డే, మై రైట్స్, మై ఫ్యూచర్' థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో గట్టు, కేటీ దొడ్డి, మల్దకల్ ప్రాంతాల్లో బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలలు శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లను విద్యాభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని, గేమ్స్, అనవసర వీడియోలు, రీల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. 14 ఏళ్లలోపు పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకోవాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ ఇంటి ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలల్లో వందశాతం హాజరు ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, అదనపు ఎస్పీ శంకర్, డీడబ్ల్యూఓ సునంద, డీఈఓ విజయలక్ష్మి, డీఐఈఓ హృదయరాజ్, డీసీపీఓ నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు





మల్దకల్, నవంబర్ 20 (జనంసాక్షి): మండల పరిధిలోని అమరవాయి గ్రామ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్ దొడ్డి గ్రామం చెందిన గ్రామానికి చెందిన చాకలి కృష్ణ గద్వాల నుండిమోటర్ సైకిల్ పై నాగర్ దొడ్డి గ్రామానికి వెళుతుండగా అమరవాయి గ్రామ వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడ్డాడు. వెంటనే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ సలహాలు మేరకు కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. చాకలి కృష్ణకు చెవుల నుండి రక్తం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ కె.వెంకటేశ్వరమ్మ సత్యన్న ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితున్ని పరామర్శించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత



తూప్రాన్, నవంబర్ 20 (జనంసాక్షి): అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తామని జెడ్పి సీఈఓ ఎల్లయ్య తెలిపారు. తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎల్లయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ఆపద సమయంలో కుటుంబాలకు అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీఓ , ఏపీఓ, ఇమాంపూర్ గ్రామ సర్పంచ్ స్వరూప నవీన్ గౌడ్ ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని అధికారులు సూచించారు.

మండల యాక్టివ్ సర్పంచ్‌గా చుక్క హిమబిందు శ్రీశైలం





తూప్రాన్, నవంబర్ 20 (జనంసాక్షి):
కిష్టాపూర్ గ్రామానికి జిల్లా ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ అవార్డును కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజ్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా వార్డు అందుకున్నారు . డిస్ట్రిక్ట్ ఉమెన్ వెల్ఫేర్ అధ్యక్షురాలు హేమ భార్గవి చేతుల మీదగా తూప్రాన్ మండల్ యాక్టివ్ సర్పంచ్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హిమబిందు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను చేసిన కృషికి ఫలితం అని అన్నారు .

శ్రీరంగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

- జిల్లా ఇంటర్ విద్యా అధికారి రాంపాక అవిలయ్య తనిఖీ
- ప్రిన్సిపాల్ ఇ.జె. మోజెస్ తో కలిసి తరగతుల పరిశీలన
- హాజరు, సిలబస్, ల్యాబ్‌లపై సమీక్ష



శ్రీరంగాపురం, నవంబర్ 20 (జనంసాక్షి): శ్రీరంగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి శ్రీ రాంపాక అవిలయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇ.జె. మోజెస్ తో కలిసి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు మరియు లెక్చరర్ల హాజరు రికార్డులను, సిలబస్ బోధన, ప్రయోగశాలల నిర్వహణ, ప్రాక్టికల్స్ మరియు పరీక్షల నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. విద్యార్థులు రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.

సీఎంకు కొమురవెల్లి మల్లన్న చిత్రపటం అందజేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు



సిద్దిపేట బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి): సిద్దిపేటలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న బహిరంగ సభకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి చిత్ర పటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శివచరణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కడారి నరేష్ లు అందజేశారు. ఈ సందర్భంగా మూడు నెలల్లో కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుంటానని ముఖ్యమంత్రి తెలిపారు.

జిల్లా క్విజ్ పోటీలకు ఎంపిక...



తూప్రాన్, నవంబర్ 20 (జనంసాక్షి): క్విజ్ కాంపిటీషన్లో గెలిచిన వారిని జిల్లా పోటీలకు పంపనున్నట్లు జెడ్పి సీఈఓ ఎల్లయ్య తెలిపారు. మండల్ లెవెల్ క్విజ్ కాంపిటీషన్ 8,9,10 తరగతులకు తూప్రాన్ మండలంలోనీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తూప్రాన్ లో నిర్వహించడం జరిగింది. క్విజ్ కాంపిటీషన్ లో 10వ తరగతిలో మొదటి బహుమతి అక్షర్-(గురుకుల రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాల), 9వ తరగతి లో మొదటి బహుమతి జెడ్.పి.హెచ్.ఎస్ ఘనపూర్, 8వ తరగతిలో మొదటి ప్రైజ్ ఇమాన్యుయెల్ గురుకుల రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాల, తూప్రాన్ (టోల్ గేట్). వీరికి ఈరోజు బహుమతులను అందజేశారు. ఈరోజు గెలిచిన ఈ ముగ్గురు విద్యార్థులను డిస్ట్రిక్ట్ లెవెల్ లో జరిగే క్విజ్ ఎందుకైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డాక్టర్ పార్వతి సత్యనారాయణ, క్విజ్ కాంపిటీషన్ మండల ఇంచార్జి సత్యం .ఇస్లాంపూర్ క్విజ్ కాంపిటీషన్ మాస్టర్ లు ప్రణయ్ , బ్రహ్మ రెడ్డి నటరాజ్ , టెక్నికల్ పర్సన్స్ ముగ్గురు సి ఆర్పీ లు పాల్గొన్నారు.





ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఫిర్యాదు..



గద్వాల, నవంబర్ 20(జనంసాక్షి): గద్వాల మున్సిపాలిటీలో నూతన ఆసరా, దివ్యాంగుల పింఛన్ల పంపిణీలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని బీజేపీ కౌన్సిలర్లు ఆరోపించారు. తమకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎమ్మెల్యే నివాసం వద్ద ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తుల చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేయడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీనివాసులు, కౌన్సిలర్లు రామాంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం సమర్పించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి కనుసన్నల్లోనే ప్రభుత్వ కార్యక్రమాలన్నీ జరగడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను విస్మరించి, అధికార పార్టీ నాయకుల పెత్తనం సాగించడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ప్రోటోకాల్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. వార్డు కౌన్సిలర్లకు సమాచారం లేకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం దారుణమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హితవు పలికారు. దీనిపై కలెక్టర్ స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్లు తెలిపారు.

బోరేగాన్‌లో అర్హులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ఝరాసంగం, నవంబర్ 20 (జనంసాక్షి): ఝరాసంగం మండలం బోరేగాన్ గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులతో పాటు అర్హతను బట్టి ఇతర సంక్షేమ పథకాల లబ్ధి పొందవచ్చున్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ల నాగేందర్, ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యుడు దిలీప్, ఇతర సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.